# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 17 నవంబర్ 2025 | పేజీలు 8




# నేడు డయల్ యువర్ డిఎం

**ఎల్బీనగర్ పెన్ పవర్ నవంబర్ 16:** మిదాని డిపో పరిధిలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 11 నుండి 12గంటల వరకు నిర్వహిస్తామని డిపో మేనేజర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో తమ సమస్యలను తెలిపే ప్రయాణికులు ఫోన్ నెంబర్ 9959226139 లో సంప్రదించాలని ఆయన కోరారు.

## హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై

# భారీగా ట్రాఫిక్ జామ్




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై గూడూరు టోల్ ప్లాజ్ దగ్గర ఆదివారం రాత్రి భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఆదివారం సెలవు కావడంతో.. యాదగిరిగుట్ట, స్వర్ణగిరి ఆలయాలకు భక్తులు భారీగా తరలివెళు తున్నారు. వరంగల్? ప్రయాణికులతో ఫుల్ ట్రాఫిక్ జామ్ కావడం గమనార్హం. కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో యాదాద్రి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం నుంచి తిరుగు ప్రయాణాలు మొదలు కావడంతో గూడూరు టోల్ గేట్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైదరాబాద్ వైపు వాహనాలు నెమ్మదిగా వెళ్తున్నాయి. కార్తీక మాసం చివరి వారానికి తోడు ఏకాదశి పర్వదినం కావడంతో శనివారం కూడా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. నారసింహుడి దర్శనానికి 3 గంటలు, స్పెషల్ దర్శనానికి గంటకు పైగా సమయం పట్టింది. 19 వందల 53 మంది దంపతులు వ్రతాలు చేశారు. ఒక్క రోజే వ్రతాల ద్వారా రూ.19.53 లక్షలు, పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా రూ.54.94 లక్షల ఆదాయం సమకూరింది.

# కామారెడ్డి పియస్ కానిస్టేబుల్‌ను.. సస్పెండ్ చేసిన ఎస్పీ..

- ఓ కేసులో స్వాధీన పరుచుకున్న ద్విచక్ర వాహనాన్ని వ్యక్తిగతంగా వినియోగం..
- కానిస్టేబుల్ విశ్వనాథంను సస్పెండ్ చేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ ఐపిఎస్..



PROCEEDINGS OF THE SUPERINTENDETN OF POLICE, KAMAREDDY
PRESENT: M.RAJESH CHANDRA, IPS.,

Dated: 16 - 11-2025.

Sub: Public Service – Police Department – Placing Sri A.Vishwanatham, PC 2078 (f) Kamareddy PS and now working at Gandhari PS under suspension – Orders Issued – Regarding

Ref: Report. C.No. 348/F2/KMR-PS//2025, Dated:16-11-2025 of the SHO, KMR

*****

**ORDER:**

Whereas it has come to the notice of the undersigned, who is the competent authority, that while working at Kamareddy PS, Sri A. Vishwanatham, PC 2078 unauthorisedly took-away an unclaimed vehicle (Bajaj Pulsar) bearing No. TS09 GL TR 6686 which was kept in the premises of Kamareddy PS, used the said vehicle for his personal purpose and kept it at a mechanic shop belonging to one Prashanth. Upon coming to know about the review of Crime, [illegible] the said PC 2078 [illegible] and kept [illegible] the premises of Kamareddy PS in the morning hours of [illegible]-11-2025. The act of Sri A. Vishwanatham, PC 2078 [illegible] highly objectionable and thereby violated rule 3 of TGCS Conduct Rules [illegible]

And whereas disciplinary proceedings against Sri A. Vishwanatham, PC 2078 are contemplated.

And, whereas; the undersigned, after careful consideration of the available material and having due regard to the circumstances of the case, are satisfied that it is necessary to place Sri A. Vishwanatham, PC 2078under suspension.

Now, therefore, in exercise of the powers conferred by sub rule (i) of Rule 8 of TGCS (CC&A), Rules, 1991, the undersigned hereby place the said Sri A. Vishwanatham, PC 2078 under suspension from the date of communication of this order and he shall continue to be under suspension until the conclusion of the disciplinary proceedings /termination of all proceedings relating to the criminal charge(s).

It is, therefore, ordered that during the suspension period remain in force, the headquarters of Sri A. Vishwanatham, PC 2078 shall be in Gandhari and the said Sri A. Vishwanatham, PC 2078 shall not leave the headquarters without obtaining the previous permission of the undersigned.

It is further ordered that during the period of suspension Sri A. Vishwanatham, PC 2078 shall be paid subsistence allowance equivalent to the leave salary on half pay leave. The D.A and other compensatory allowances shall be paid along with subsistence allowance.

Superintendent of Police,
Kamareddy District.

To
Sri A. Vishwanatham, PC 2078 (through SHO, Gandhari)
Copy to the SHO, Gandhari PS for information and he is instructed to serve the same on the said PC 2078 and return his acknowledgment.
Copies to concerned Inspectors and SDPOs for information.
Copies to all the seat of DPO, IT Core and DO Book.
Copy submitted W/Cs to the Dy. Inspector of Police, Zone-III,Rajanna at Karimnagar for favour of information.

SUSPENDED

**కామారెడ్డి జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 16:** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఓ కేసులో స్వాధీనం చేసుకున్న బైక్‌ను వ్యక్తిగతంగా తీసుకెళ్లిన కానిస్టేబుల్‌పై కామారెడ్డి ఎస్పీ కఠిన చర్యలు తీసుకున్నారు.. కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న పిసి%-%2078 విశ్వనాథంను ఎస్పీ రాజేష్ చంద్ ఐపీఎస్ వెంటనే సస్పెండ్ చేశారు.. పోలీసుల వివరాల ప్రకారం, ఓ కేసుకు సంబంధించిన ద్విచక్ర వాహనం పల్సర్ బైక్ (టిఎస్ 09 జిఎల్. టిఆర్ 6686) ను కానిస్టేబుల్ అనుమతి లేకుండా ఇంటి పనుల కోసం తీసుకెళ్లి, ఒక మెకానిక్ షాప్ వద్ద ఉంచిన విషయం దర్యాప్తులో బయటపడింది.. విషయం జిల్లా ఎస్పీ దృష్టికి వెళ్ళడంతో విచారణకు ఆదేశించి, నిర్ధారణ కావడం తో, పోలీసు శాఖ నియమాలు ఉల్లంఘించినట్లు ఎస్పీ తేల్చారు.. దీంతో విశ్వనాథం ను సస్పెండ్ చేసి, గాంధారి హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని, ఎస్పీ అనుమతి లేకుండా అక్కడి నుంచి వెళ్ళకూడదని ఆదేశించారు..

సస్పెన్షన్ సమయంలో నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ ఇవ్వాలని కూడా అధికారులు తెలిపారు.

పోలీసులు ఈ ఘటనపై శాఖా పరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు...

## ఫేక్ న్యూస్ ఏదో మీడియా

# ద్వారే తెలుస్తోంది

### ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ప్రపంచమంతా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) హవా నడుస్తోందని.. ఈ తరుణంలో అసలు వార్తలు ఏమిటో, ఫేక్ వార్తలేమిటో చెప్పాల్సింది మీడియా మాత్రమేనని ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు డ్రగ్స్ రక్కసిపై అంతా పోరాటం చేయాలని ఇందుకు మీడియా ప్రధాన భూమిక -2 లో

**లారీని ఢీకొని ఆర్టీసీ బస్సు నుజ్జునుజ్జు.. ఇద్దరి మృతి** -2లో

# లారీని ఢీకొని ఆర్టీసీ బస్సు నుజ్జునుజ్జు.. ఇద్దరి మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలో రోడ్డు ప్రమాదం జరిగింది. నిడిగొండ వద్ద హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. ముందు వెళు_న్న లారీని వరంగల్-1 డిపోనకు చెందిన ఆర్టీసీ రాజధాని బస్సు ఢీకొంది. ప్రమాద తీవ్రతకు బస్సు నుజ్జునుజ్జయింది. ఈ బస్సులో ఉన్న ఇద్దరు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి. మృతులను హనుమకొండలోని బాలసముద్రానికి చెందిన నవజీత్ సింగ్, హైదరాబాద్ దోమలగూడకు చెందిన ఓం ప్రకాశ్‌గా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు.

### ఫేక్ న్యూస్ ఏదో మీడియా

# ద్వారే తెలుస్తోంది

- మొదటి పేజి తరువాయి

వహించాలని ఆయన కోరారు. డ్రగ్స్ ఫ్రీ ఇండియాగా మార్చడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు 89వ జయంతి సందర్భంగా ఆదివారం రామోజీ ఫిల్మ్ సిటీ(RFC)లో ఏర్పాటు చేసిన రామోజీ ఎక్సలెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి ముఖ్య అతిథిగా మాట్లాడారు. మీడియాలో రామోజీరావు ఓ పయనీర్ లాంటి వారని.. ఈనాడు, ఈటీవీ నెట్వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీ, రామోజీ గ్రూప్ ద్వారా మీడియా, ఎంటర్టైన్మెంట్ రంగంలో ఆయన అందించిన సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు.ఓ కుగ్రామం నుంచి వచ్చి ఎంతో గొప్ప స్థాయికి ఎదిగారని కొనియాడారు. సిబ్బందిలో రామోజీరావు టీఎం స్పిరిట్ నింపేవారని.. ఆలోచనలను సంస్థలుగా తీర్చిదిద్దిన వ్యక్తి అని కొనియాడారు. దేశంలో ఎక్కడ విపత్తు వచ్చినా స్పందించేవారని.. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల నుంచి నిధులు సేకరించి వాటితో బాధితులకు సాయం చేసిన గొప్ప వ్యక్తి రామోజీరావు అన్నారు. ఎథికల్ జర్నలిజానికి ఆయన మరోపేరుగా నిలిచారని కొనియాడారు. రామోజీ ఎక్సలెన్సీ అవార్డులు ఆయన గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలు గుర్తించుకునేందుకు ఓ మైలురాయిగా నిలిచిపోతాయన్నారు. ఆయన ఎందరికో స్ఫూర్తివంతంగా నిలిచారని అన్నారు. స్క్రిప్ట్‌తో వచ్చి సినిమా ప్రింటుతో బయటకు వెళ్లేలా రామోజీ ఫిల్మ్ సిటీని నిర్మించారంటే రామోజీ విజన్‌ను అర్థం చేసుకోవచ్చని ఉప రాష్ట్రపతి పేర్కొన్నారు. అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు. విలువలతో కూడిన వ్యాపారం చేశారని అన్నారు. వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన, సమాజహితమే లక్ష్యంగా కష్టపడుతున్న ఏడుగురికి రామోజీ పురస్కారాలను అందచేసారు. అవార్డులు అందుకొన్న వారిలో అమలా రూయా (గ్రామీణాభివృద్ధి విభాగం), శ్రీకాంత్ బొల్లా (యూత్ ఐకాన్), మాధవీలత (సైన్స్ అండ్ టెక్నాలజీ), ఆకాశ్ టాండన్ (మానవసేవ), ప్రసన్న శ్రీ (కళ- సంస్కృతి), జైదీప్ హార్డికర్ (జర్నలిజం), పల్లవి ఘోష్ (మహిళా సాధికారత) ఉన్నారు.

# కొత్త విద్యుత్కేంద్రాలపై కీలక నిర్ణయం



**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో భారీ వ్యయంతో కొత్త విద్యుత్కేంద్రాల నిర్మాణం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వీటిలో రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ ప్లాంటు, 1500 మెగావాట్ల బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థ, 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంటు (పీఎస్పీ)లు ఉన్నాయి. వీటి నిర్మాణానికిచ్చిన ప్రతిపాదనల ప్రకారం భారీగా కొత్త రుణాలను సేకరించేందుకు రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థ (జెన్కో)కు ప్రభుత్వం అనుమతివ్వాలి. ఆయా ప్రతిపాదనలను సోమవారం జరిగే మంత్రివర్గం ఆమోదానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ పంపింది. ఇవి కాకుండా ప్రైవేటు కంపెనీలు నిర్మించే మరో 2,500 పీఎస్పీల అనుమతి కోసం కూడా మంత్రివర్గం ముందు పెట్టబోతున్నారు. ప్రతిపాదనల ప్రకారం వీటి నిర్మాణాలు పూర్తయ్యేసరికి ఆరేడేళ్లు పడుతుంది.

రామగుండంలో నిర్మించబోయే థర్మల్ ప్లాంటుకు జెన్కో రూ.10,893 కోట్లు వ్యయం చేయాలి. ఇందులో 75% రుణాలుగా తీసుకోవాలి. మిగిలిన 25%(రూ.2,723 కోట్లు) ఈక్విటీ కింద జెన్కోనే సొంతంగా పెట్టుబడి పెట్టాలి.

ప్రస్తుతమున్న థర్మల్ ప్లాంట్ల కోసం రోజూ సింగరేణి గనుల నుంచి కొంటున్న 50 వేల టన్నుల బొగ్గుకే సొమ్ములు చెల్లించలేక జెన్కో రూ.12 వేల కోట్ల బకాయిలు పెట్టింది.

ఈ క్రమంలో జెన్కో కొత్తగా నిర్మించే థర్మల్ ప్లాంటుకు రూ.2,723 కోట్ల పెట్టుబడికి మంత్రివర్గం అనుమతిస్తే ఆ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాల్సి ఉంటుందని అంచనా.

రామగుండం సమీపంలోనే పెగడపల్లిలో నిర్మించబోతున్న 800 మెగావాట్ల కొత్త ప్లాంటుకు నిర్మాణ అంచనా వ్యయం మెగావాట్‌కు రూ.13.33 కోట్లు అవుతుండగా.. జెన్కో ప్లాంటుకు రూ.13.62 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదించారు. సిపెట్ ప్రాంతంలో ఎన్టీపీసీ నిర్మిస్తున్న కొత్త ప్లాంటుకు మెగావాట్‌కు రూ.12.82 కోట్లే అవుతోంది. అధిక వ్యయంతో నిర్మించే జెన్కో థర్మల్‌ప్లాంటు పూర్తయితే యూనిట్ కంటు ఉత్పత్తి వ్యయం రూ.7.97 అవుతుందని అంచనా.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వద్ద 750 మెగావాట్లు, యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌లో మరో 750 మెగావాట్ల చొప్పున బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థలు ఏర్పాటు చేయడానికి జెన్కో ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంటు నిర్మిస్తే సగటున యూనిట్ కరెంటుకు రూ.6.60 అవుతుందని జెన్కో అధ్యయనంలో తేలింది. వీటి వల్ల ఏటా రూ.1000 కోట్ల లాభం వస్తుందని తెలిపింది.

ఇక ప్రైవేటు కంపెనీలు నిర్మించే మరో 2వేల మెగావాట్ల పీఎస్పీలను 'డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్'(డీబీఎఫ్ఓటీ) అనే విధానంలో చేపడతామని మంత్రివర్గానికి జెన్కో తెలిపింది. ఈ విధానంలో రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే ఆర్థికభారం ఉండదని వివరించింది. ఈ ప్రాజెక్టులనుంచి వచ్చే కరెంటుకు యూనిట్‌కు రూ.4.86 చొప్పున జెన్కో చెల్లించాల్సి ఉంటుంది.

# మళ్లీ అధికారంలోకి రావాలంటే ప్రక్షాళన మస్ట్




**హైదరాబాద్ పెన్ పవర్::** ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల తర్వాత కూడా జూబ్లీహిల్స్?ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన ఈ సమయంలో పార్టీ, ప్రభుత్వంలో నేతల పనితీరు ఆధారంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్?కుమార్ స్పష్టం చేశారు. మళ్లీ అధికారంలోకి పార్టీ రావాలంటే ఈ ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతో ఉంది..ఎన్ఎస్‌యూఐ కార్యకర్త నుంచి ఏఐసీసీ వరకు.. ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవంతో సీఎం రేవంత్ రెడ్డి, మీనాక్షి నటరాజన్ లకు విజ్ఞప్తి చేస్తున్నా.. అక్కడక్కడ కొన్ని కలుపు మొక్కలు, గంజాయి మొక్కలు ఉన్నాయి..వాటిని ఏరిపారేయాలి.. మళ్లీ మొలకెత్తకుండా నలిపివేయాల్సి అవసరం ఉందని ఆయన సంచలన కామెంట్లు చేశారు. ఆదివారం గాంధీ భవన్? లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంపత్?కుమార్?వ ాట్లాడుతూ నా పనితీరును కూడా సమీక్షించ ాలని, తనకు సీఎం, మీనాక్షి నటరాజన్?లు గంట సమయం ఇస్తే ఆదిలాబాద్?నుంచి అలంపూర్ వరకూ జహీరాబాద్?నుంచి భద్రాచలం వరకూ నాకున్న సమాచారాన్ని వారికి తెలియజేస్తానన్నారు.గత ఎన్నికలకు ముందు రేవంత్?రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో ప్రభంజనంలో గెలుస్తామని పార్టీలోకి ఉప్పెనలా వచ్చిన వారు, అధికారంలోకి వస్తామని వచ్చిన వాళ్లు ఉన్నారని సంపత్?కుమార్?అన్నారు. రాబోయే మూడేండ్ల తర్వాత అప్పుడున్న పరిస్థితులతో ఎవరు ఎక్కడ ఉంటారో తెలియదని, 42లక్షల మంది శిక్షితులైన కార్యకర్తల బలమున్న పార్టీలో ప్రక్షాళన జరిగితేనే సమర్థులకు, పనిచేసే వారికి ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందన్నారు. తానైతే నిబద్ధత కలిగిన కార్యకర్తగా చివరి వరకూ పార్టీలోనే ఉంటానని, కానీ మిగతా నేతలను పనితీరును పున:పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి పనితీరును పునఃపరిశీలించి ప్రక్షాళన చేయాలని కోరుతున్నానని సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించామని ఏమాత్రం అదమరిచి వ్యవహరించినా ఆగమైపోతామని, రాబోయే మూడేళ్లలో చివరి ఏడాది ఎన్నికల హడావిడి ఉంటున్నందున ఈ రెండేళ్లలో పార్టీ, ప్రభుత్వం ప్రజల్లోకి మరింతగా వెళ్లాలంటే ఈ పునర్నిర్మాణ కార్యక్రమం అత్యంత అవసరమని సంపత్?కుమార్? అభిప్రాయపడ్డారు. మంచి వాతావరణం ఉన్నప్పుడే రిపేరు చేస్తే లోటుపాట్లు ఏమైనా ఉంటే సర్దుకుంటాయని, పరిస్థితులు బాగా లేనప్పుడు మెలుకుంటే లాభం ఉండదన్నారు.

# ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్లు క్లోజ్..




**హైదరాబాద్ పెన్ పవర్:**సినీ ఇండస్ట్రీకి దశాబ్దాలుగా కంటి మీద కునుకు లేకుండా చేసిన సినిమా పైరసీ భూతంపై సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. లక్షలాది మంది వీక్షకులను ఆకర్షించిన అక్రమ స్ట్రీమింగ్ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కూకట్‌పల్లిలోని అతని నివాసంలో అరెస్ట్ చేశారు. పోలీసుల చర్యతో కేవలం ఐబొమ్మే కాకుండా, దానికి అనుబంధంగా ఉన్న బప్పం టీవీ వెబ్‌సైట్లను కూడా శాశ్వతంగా మూసివేశారు. విచారణలో భాగంగా రవి నుంచి వెబ్ లాగిన్‌లు, సర్వర్ వివరాలు సేకరించి, సాంకేతికంగా ఆ రెండు వెబ్‌సైట్లు ప్రస్తుతం ఓపెన్ కాకుండా నిలిపివేశారు.

**అరెస్టులో కీలక ఆధారాలు..**

కూకట్‌పల్లిలోని రవి ఫ్లాట్‌లో పోలీసులు జరిపిన సోదాలు చూసి ఆశ్చర్యపోయారు. ఈ రైడ్‌లో వందల సంఖ్యలో హార్డ్ డిస్క్‌లు, అత్యాధునిక కంప్యూటర్‌లు, ల్యాప్‌టాప్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లేటెస్ట్ గా విడుదలైన కొన్ని సినిమాల HD ప్రింట్‌లను అప్‌లోడ్ చేయడానికి సిద్ధంగా ఉంచిన కంటెంట్‌ను కూడా అధికారులు నిలిపివేయగలిగారు. ఈ కంటెంట్ బయటికి వచ్చి ఉంటే, సినీ పరిశ్రమకు మరోసారి భారీ నష్టం వాటిల్లేది.

విచారణలో రవి నుంచి కీలక సమాచారాన్ని పోలీసులు రాబట్టినట్లు సమాచారం. ఈ పైరసీ సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించాడు, సినిమా ప్రింట్‌లను ఎలా సంపాదించాడు అనే కీలక వివరాలను వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇతని ఆధీనంలో ఉన్న వందల హార్డ్ డిస్క్‌లను పరిశీలించడం ద్వారా, ఈ పైరసీ నెట్‌వర్క్‌లో ఇంకెవరైనా ఉన్నారా అనే దానిపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.


**14 రోజుల రిమాండ్..**

ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి గతంలో పోలీసులకు, సినీ పరిశ్రమకు బహిరంగంగా ఛాలెంజ్ విసిరాడు. "నా వద్ద కోట్ల మంది డేటా ఉంది. నన్ను టార్గెట్ చేస్తే ఏం చేయాలో నాకు తెలుసు" అంటూ హెచ్చరించాడు. ఈ బెదిరింపులను పోలీసులు చాలా సీరియస్‌గా తీసుకున్నారు. రవిని అరెస్ట్ చేయడానికి వ్యూహాత్మకంగా కొన్ని నెలల పాటు టెక్నికల్ నిఘా పెట్టారు. ఇంతకాలం తప్పించుకు తిరుగుతున్న రవిని ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు.

**సీవీ ఆనంద్ హర్షం ...**

అరెస్ట్ అనంతరం రవిని మెజిస్ట్రేట్ నివాసంలో ప్రవేశపెట్టగా.. 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ కేసులో మరింత సమాచారం రాబట్టడం కోసం, సోమవారం నాడు నాంపల్లి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేయాలని సైబర్ క్రైమ్ పోలీసులు నిర్ణయించారు. ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్‌పై తెలంగాణ హెూం శాఖ స్పెషల్ సీఎస్ సీవీ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో పోలీసులకు "దమ్ముంటే పట్టుకోండి నన్ను" అని సవాలు విసిరిన వ్యక్తిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారని ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేశారు. జూన్ 5వ తేదీ నుంచి సైబర్ క్రైమ్ టీమ్ రేయింబవళ్లు కష్టపడి రవి సహా ఈ పైరసీలో ఉన్న కీలక వ్యక్తులందరినీ పట్టుకుందని ఆనంద్ ప్రశంసించారు. డిజిటల్ కంపెనీల సర్వర్‌లను హ్యాక్ చేసి సినిమా విడుదల కంటే ముందే హెచ్‌డీ ప్రింట్‌లను రిలీజ్ చేస్తున్న ఈ ముఠాను అరికట్టడం గొప్ప విషయమన్నారు. ఈ విజయం సాధించిన డీసీపీ కవిత, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లతో పాటు సైబర్ క్రైమ్ టీమ్‌కు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ అరెస్ట్‌తో తెలుగు సినీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పైరసీని అరికట్టడంలో ఇది ఒక చారిత్రక మైలురాయిగా భావిస్తున్నారు.

# మీ అభిమానం సల్లంగుండ.. 'వారణాసి' హీరో మహేష్ బాబు కారు చలాన్లు కట్టిన అభిమాని !




**హైదరాబాద్ పెన్ పవర్:**'వారణాసి' హీరో మహేష్ బాబుపై ఆయన అభిమానులు పెంచుకున్న ప్రేమ వెల కట్టలేనిది. అభిమానం ఎంతలా పెంచుకున్నారంటే.. 'అతడు' ఏ ఒక్క విషయంలో మాట పడే పరిస్థితి రాకూడదని ఆయన అభిమానులు భావిస్తుంటారు. తాజాగా వైరల్ అవుతున్న ఒక వీడియోనే అందుకు నిదర్శనం. ఆ వీడియోలో ఏముందంటే.. %మీుష్ట్రవంష్ట్రదీుఎబ% కారు %ూఎచీ=% ఎక్స్‌ప్రెస్ వేపై స్పీడ్ లిమిట్ దాటడంతో.. అతని కారుపై రెండు చలాన్లు పడ్డాయి. ఈ విషయంపై.. సోషల్ మీడియాలో ట్రోల్స్ రావడంతో తట్టుకోలేకపోయిన మహేష్ బాబు వీరాభిమాని ఒకరు.. వెంటనే పెండింగ్?లో ఉన్న ఆ 2 వేల 70 రూపాయల చలాను మొత్తాన్ని స్వయంగా చెల్లించి ఆ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. అభిమాన హీరోపై ఒక చిన్న మరక కూడా పడకూడదని ఈ మహేష్ అభిమాని భావించడంపై సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన వ్యక్తమైంది. వంద కోట్లకు పైగా పారితోషికం తీసుకునే మహేష్ బాబు లాంటి హీరోకు కారు చలాన్లు చెల్లించడం పెద్ద పనేం కాదని.. సదరు అభిమాని చెల్లించాల్సినంత అవసరం లేదని కొందరు అభిప్రాయపడ్డారు. అభిమానం ఉండొచ్చు గానీ హీరోలను ఉద్ధరించేంత అక్కర్లేదని.. ఆ హీరో సినిమాను థియేటర్?లో చూసి ఎంజాయ్ చేసేంత వరకూ ఉంటే చాలని కొందరు నెటిజన్లు హితవు పలికారు. ఏదేమైనా.. మహేష్ బాబు కారు చలాన్లను ఒక అభిమానం చెల్లించడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది.

మహేష్ బాబు హీరోగా.. రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ భారీ అడ్వెంచరస్ మూవీ టైటిల్‌ను శనివారం అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. 'గ్లోబ్‌ట్రాటర్' పేరుతో ఆర్ఎఫ్‌సీలో గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించిన రాజమౌళి టీమ్.. ఈ వేదికపై 'వారణాసి' అనే టైటిల్‌ను రివీల్ చేయడంతో పాటు మహేష్ బాబు ఫస్ట్ లుక్, 'వారణాసి టు ది వరల్డ్' పేరుతో వీడియోను విడుదల చేశారు. యుగాలు, ఖండాలతో కూడిన అద్భుతమైన విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో సాగిన ఈ వీడియో చివర్లో.. వారణాసి బ్యాక్‌డ్రాప్‌లో చేతిలో త్రిశూలం పట్టుకుని ఎద్దుపై వస్తున్న మహేష్ బాబు లుక్ ఇంప్రెస్ చేసింది. అలాగే వేదికపై కూడా ఎద్దు బొమ్మపై కూర్చుని మహేష్ బాబు ఎంట్రీ ఇవ్వడం ఈవెంట్‌కు హైలైట్‌గా నిలిచింది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయ నోస్తవా సహిత 28వ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలు.

**హైదరాబాద్ పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయనోత్సవ సహిత 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుననీ దేవస్థాన కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలియజేసినారు.

అభివృద్ధి ప్రదాత పైళ్ల మల్లారెడ్డి సాధన యుఎస్ఏ వారి సహకారంతో మరి కుటుంబ సభ్యుల సమక్షంలో వైభవంగా నిర్వహించెదరని అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు మండల ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదములు తీసుకోవాలని కోరినారు.

## ప్రొద్దుటూరులో శ్రీరామలింగేశ్వర స్వామి చతుర్థ వార్షికోత్సవ వేడుకలు.

**హైదరాబాద్ పెన్ పవర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రము అయినా శ్రీ రామలింగేశ్వర స్వామి చతుర్దశి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించిందని 17 తారీకు ఎనిమిది గంటలకు పరివార దేవతలకుపంచామృత అభిషేకములు 10. 30 నిమిషాలకు విష్ణు ఆదిత్య దుర్గాహితులకు మహా రుద్ర హెూమములు అంగరంగ వైభవంగా జరుపబడును అని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని ఆశీస్సులతో పాటు తీర్థప్రసాదములు తీసుకోవాలని భక్తులను కోరినారు. ఈ వార్షికోత్సవం వేడుకలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొనాలని దేవస్థాన కమిటీ చైర్మన్ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి వైస్ చైర్మన్ పగడాల అశోక్ ప్రధాన కార్యదర్శి బొల్లపల్లి ఇంద్రసేనారెడ్డి భక్తులకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసినారు.

## జగన్నాధపురం మాల కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఘనంగా వనభోజన కార్యక్రమం..




**హైదరాబాద్ పెన్ పవర్:**మండల పరిధిలోని జగన్నాధపురం –పందిళ్ళపల్లి గంగిరెడ్డి గారి మామిడి తోటలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా మాల కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఘనంగా వనభోజ కార్యక్రమాని నిర్వహించుకోవడం జరిగింది. ఉదయం 10 గంటలకు జగన్నాధపురం లోని అంబేద్కర్ విగ్రహం నుంచి భారీగా ర్యాలీతో, ఆడపడుచులు బంధుమిత్రులు స్నేహితులతో, ఆనంద ఉత్సాహంతో, యువకులు టపాసులు కాల్చుకుంటూ.. మామిడి తోటలోకి వెళ్లి అహ్లాదకరమైన వాతావరణం లో భోజనం ఏర్పాట్లు చేసుకొని అందరితో ప్రేమను పంచుకుంటూ కలిసి సందడి సందడి చేసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొని వన మహెూత్సవ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ... జగనాధపురం మాల కమిటీ సంఘస్తులు, బంధుమిత్రులు స్నేహితులు, తదితరులు హాజరై పాల్గొన్నారు.

# నాదం ఝుమ్మంది.. రాజకీయం రమ్మంది.. ఈ ఎమ్మెల్యే గురించి తెలుసా?



**హైదరాబాద్ పెన్ పవర్:**తన జానపద పాటలతో సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకొంది.. ఫలితంగా ఇన్ స్టా, యూట్యూబ్ లో కలిపి ఆమెకు 1.1 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఫేస్ బుక్ లో 1.4 కోట్ల మంది ఆమెను అనుసరిస్తున్నారు. గత ఏడాది ఆమె పాడిన శబరి పాట ప్రధాని మోడీనే ఆకర్షిం చింది.. ఆయన ప్రశంసలు సంపాదించుకుంది. అలా ఆని ఆమె కేవలం సోషల్ మీడియాలోనే టాప్ కాదు.అంతకంటే ముందు ఇండియన్ ఐడియల్ లో పాల్గొంది.. ఆ తర్వాత, ఐ జీనియస్ యంగ్ సింగింగ్ స్టార్ లో విజేతగా.. రైజింగ్ సింగర్ పోటీల్లో రన్నరప్ గా నిలిచింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తొలిసారి జాతీయ స్థాయి క్రియేటర్లకు అవార్డులు ఇచ్చినప్పుడు అందులో ఆమె కూడా ఉంది. నాడు ఆమె కల్చరల్ అంబాసిడర్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపికైంది. కట్ చేస్తే.. ఇప్పుడు పాతికేళ్లకే ఎమ్మెల్యే.అవును... ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 202 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. ఆ 202 మంది ఎన్డీయే కూటమి సభ్యుల్లో పాతికేళ్ల మైథిలీ ఠాకూర్ ఒకరు. పైన చెప్పుకున్న ఇంట్రడక్షన్ అంతా ఆమె గురించే. బీహార్ రాజకీయాల్లో ఆమె తాజా సంచలనం.బీహార్ లోని అలీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ తరుపున రంగంలోకి దిగిన మైథిలీ ఠాకూర్... స్థానిక ఆర్జేడీ నేత వినోద్ మిశ్రాపై సుమారు 11 వేల ఓట్ల మెజారిటీతో గెలిచి, తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టనుంది. ఫలితంగా... ఈసారి బీహార్ అసెంబ్లీకి ఎన్నికైన అతిపిన్న వయస్కురాలిగా నిలిచింది.కాగా... 2000 జూలై 25న మధునైలోని బేనిపట్టిలో రమేష్ ఠాకూర్, భారతి దంపతులకు జన్మించింది మైథిలీ. ఈమె తండ్రి శాస్త్రీయ సంగీతకారుడు, గాయకుడు, ఉపాధ్యాయుడు కాగా.. తల్లి గృహిణి. ఈ క్రమంలో రమేష్.. చిన్నప్పటి నుంచీ కుమార్తెకు శాస్త్రీయ సంగీతం నేర్పించారు. ఆమెతో పాటు.. ఆమె సోదరులు అయాచీ, రిష కూడా సంగీతం నేర్చుకున్నారు.వాస్తవానికి ఆమె చిన్నప్పటి నుంచీ రియాలిటీ షోలలో పాడటానికి ప్రయత్నించినప్పటికీ... పలుమార్లు తిరస్కరించబడింది. ఇందులో భాగంగా.. ఆమె సరేగమప లిటిల్ చాంప్స్, ఇతర ప్రసిద్ధ సంగీత పోటీలల్లోకి ప్రవేశించడానికి ప్రయత్నించినప్పుడు.. ఆమె అందులో విజయం సాధించలేకపోయింది. అయినప్పటికీ ప్రయత్నం ఆపలేదు!

**నాడు 2 ఓట్ల తేడాతో ఓడిపోయి...!:**
తనదైన స్వరంతో మైథిలీ ఠాకూర్ 2016లో జీనియస్ యంగ్ సింగింగ్ కాంపిటీషన్ లో గెలిచి.. తన తొలి మ్యూజిక్ ఆల్బమ్ "యే రబ్బా" ప్రారంభించింది. సరిగ్గా ఒక ఏడాది తర్వాత ఆమె రైజింగ్ స్టార్ షోలో కనిపించింది. నివేదికల ప్రకారం.. రైజింగ్ స్టార్ మొదటి సీజన్ ను కేవలం రెండు ఓట్ల తేడాతో కోల్పోయింది.. దీంతో ఆ షోలో మొదటి రన్నరప్ గా నిలిచింది. తాజా ఎన్నికల్లో 11,730 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది!

# పని చేస్తే ఈ సంస్థల్లోనే చేయాలట.. ప్రపంచ టాప్ పాతికలో 16 భారత్ లో!



**హైదరాబాద్ పెన్ పవర్:**జాబ్ చేస్తే ఇలాంటి కంపెనీల్లోనే చేయాలనిపించే కంపెనీలు ప్రపంచంలోనే అత్యుత్తమైనవి ఏవి? అదే సమయంలో తాము పని చేసే కంపెనీ మీద గౌరవం.. విశ్వాసం.. ఉద్యోగుల పనికి తగ్గట్లుగా గుర్తింపును ఇచ్చే సంస్థల జాబితాను తయారు చేశాయి రెండు సంస్థలు. 2024-25 మధ్యన చేపట్టిన ఈ సర్వేలో భాగంగా మొత్తం 90 లక్షల మందిని సర్వేలో పాలు పంచుకునేలా చేశారు. అంతిమంగా టాప్ 25 అత్యుత్తమ కంపెనీల జాబితాను విడుదల చేశారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. ఈ పాతిక కంపెనీల్లో పదహారు కంపెనీలు భారత్ లోనూ కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉండటం. ఈ సర్వేలో భాగంగా కొన్ని అంశాల్ని పరిగణలోకి తీసుకున్నారు. కనీసం ఐదు వేల మంది ఉద్యోగులు పని చేస్తూ ఉండే కంపెనీలను ఈ జాబితాలో తీసుకున్నారు. ఇంతకూ ఈ జాబితాను ఎవరు రూపొందించారన్న సందేహం కలుగుతుంది. అక్కడికే వస్తున్నాం. ఫార్చ్యూన్ మీడియా.. గ్రేట్ ప్లేస్ టు వర్కు సంస్థలు కలిసి ఈ జాబితాను సిద్ధం చేశాయి. ఈ జాబితాలో చోటు దక్కించుకునే సంస్థలు వివిధ దేశాల్లో శాఖలు ఉండటాన్ని కూడా పరిగణలోకి తీసుకున్నారు.ఆయా సంస్థలు ప్రాంతీయంగా మెరుగైన పని వాతావరణం కలిగి ఉన్న వాటిని వడపోతలో మరో ప్రాధాన్య అంశంగా తీసుకున్నారు. ఇంతకూ ఈ సంస్థ ఫైనల్ చేసిన టాప్ 25 అత్యుత్తమ పని చేసే అవకాశం ఉన్న సంస్థల జాబితాలో వివిధ సేవల్ని అందించే సంస్థలు..

టెక్నాలజీ.. హెల్త్ కేర్.. ఫైనాన్షియల్ సర్వీసెస్.. ఉత్పత్తి రంగాలకు చెందిన పాతిక కంపెనీలు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి. టాప్ 25 సంస్థల్లో భారత్ లోనూ తమ కార్యకలాపాల్ని నిర్వహించే సంస్థల జాబితాను కూడా వేరుగా ప్రస్తావిస్తాం.

## హైదరాబాద్ షాద్ నగర్ లో పరువు హత్య... తమ్ముడు కులాంతర వివాహం చేసుకుంటే అన్నను చంపేశారు..



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ షాద్ నగర్ లో దారుణం జరిగింది. తమ్ముడి కులాంతర వివాహానికి సహకరించాడని అన్నను దారుణంగా కొట్టి చంపి.. మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. షాద్ నగర్ లోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ తమ్ముడు చంద్రశేఖర్ అదే గ్రామానికి చెందిన భవాని అనే యువతిని ప్రేమించాడు. వేర్వేరు కులాలు కావడంతో పెద్దలు పెళ్లికి అంగీకరించరని భావించి 10 రోజుల కిందట ఊరు నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకొని హైదరాబాద్‌లో ఉంటున్నారు.
చంద్రశేఖర్, భవానిల పెళ్ళికి సహకరించింది యువకుడి అన్న రాజశేఖర్ అని భావించి కక్ష పెంచుకున్నారు యువతి బంధువులు. నవంబర్ 12న మాట్లాడుకుందామని, సంధి కుదుర్చుకుందామని నలుగురు వ్యక్తులు రాజశేఖర్‌ను నమ్మించి గ్రామ శివారుకు తీసుకెళ్లారు. అక్కడ ఆయన్ను తీవ్రంగా కొట్టి చంపారు. తర్వాత మృతదేహాన్ని కారులో మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం ఎన్మనగండ్ల గేటు వద్దకు తీసుకెళ్లి పెట్రోల్ పోసి తగులబెట్టారు.
రాజశేఖర్ కుటుంబ సభ్యులు షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి తండ్రితో పాటు అనుమానం ఉన్న పలువురి పేర్లను పోలీసులకు ఇచ్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## ఐరన్ బాక్స్‌లో బంగారు కడ్డీలు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో రూ. కోటిన్నర విలువైన బంగారం సీజ్




**హైదరాబాద్ పెన్ పవర్:**బంగారానికి ఉన్న డిమాండ్ ఆధారంగా అక్రమ మార్గాలలో దేశంలోకి తీసుకొచ్చేందుకు కొందరు విఫల ప్రయత్నాలు చేస్తున్నారు. 2025 నవంబర్ 16వ తేదీన హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో అక్రమంగా బంగారం తెస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు కస్టమ్స్ అధికారు. ఐరన్ బాక్స్ లో బంగారు కడ్డీలు దాచిపెట్టి వచ్చిన వ్యక్తి నుంచి గోల్డ్ ను సీజ్ చేశారు షార్జా నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు వచ్చిన ప్రయానికుని దగ్గర 11 బంగారం కడ్డీలను గుర్తించారు కస్టమ్స్ అధికారులు. నిందితుడు బంగారాన్ని ఐరన్ బాక్స్ లో అమర్చుకుని తరలించేందుకు ప్రయత్నించి అడ్డంగా బుక్కయ్యాడు. బంగారం స్వాధీనం చేసుకున్న అధికారులు విచారణ చేపట్టారు . బంగారు కడ్డీలను ప్యాక్ చేసి డిటెక్టర్ గుర్తు పట్టుదులే అన్న ధీమాతో ఐరన్ బాక్స్ లో పెట్టి తీసుకొచ్చాడు. పట్టుబడ్డ బంగారం విలువ 1196.20 గ్రాములు అని అధికారులు తెలిపారు. దాదాపు కోటి55 లక్షల రూపాయలు ఉందని అంచనా వేశారు.

## తెలంగాణ షూటర్ ధనుష్ శ్రీకాంత్‌కు రూ. కోటి 20 లక్షల నజరానా ప్రకటించిన ప్రభుత్వం



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ షూటర్ ధనుష్ శ్రీకాంత్ కు భారీ నజరానా ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. షూటింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన ధనుష్ కు కోటి 20 లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. 2025 నవంబర్ 16న హన్మకొండ స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభం సందర్భంగా ఈ భారీ నజరానా ప్రకటించారు మంత్రి వాకిటి. ధనుష్ శ్రీకాంత్ తెలంగాణకు చెందిన షూటర్. జర్మనీ సుహల్ లో 2023 లో జరిగిన ISSF జూనియర్ వరల్డ్ కప్ లో గోల్డ్ మెడల్ సాధించాడు శ్రీకాంత్. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్ లో బంగారం పథకాన్ని సాధించాడు. స్పోర్ట్స్ పాలసీ ప్రకారం రూ.కోటి 20 లక్షలు రూపాయలు గిఫ్ట్ ఇస్తున్నామని ప్రకటించారు మంత్రి వాకిటి శ్రీహరి .వీటితో పాటు 2024 సెప్టెంబర్ లో వరల్డ్ డెఫ్ షూటింగ్‌చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ షూటర్‌ధనుశ్‌శ్రీకాంత్ మూడో గోల్డ్ నెగ్గాడు. జర్మనీలోని హనోవెర్‌లో జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్‌టీమ్ ఫైనల్లో శ్రీకాంత్ – మోహిత్ సంధు 17 – 5 స్కోరుతో ఇండియాకే చెందిన నటాషా జోషి – మొహమ్మద్ మూర్తజాపై గెలిచింది. నటాషా, మూర్తజాకు సిల్వర్ లభించింది. కాగా, ధనుశ్‌ఇప్పటికే 10 మీ. ఎయిర్‌రైఫిల్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్‌లోనూ స్వర్ణాలు సొంతం చేసుకున్నాడు. ఆ తర్వాత

## హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర అగ్ని ప్రమాదం.. మంటల్లో దగ్ధమైన ఎలక్ట్రిక్ కారు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఎన్టీఆర్ గ్రౌండ్స్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఎలక్ట్రిక్ కారు పూర్తిగా దగ్ధమైపోయింది. ఆదివారం (నవంబర్ 16) గ్రౌండ్ లో పార్క్ చేసి ఉన్న ఎలక్ట్రికల్ కార్ లో మంటలు చెలరేగాయి. దీంతో అక్కడున్నవాళ్లు భయాందోళనలకు గురయ్యారు.మంటలు పక్కన ఉన్న కార్లకు వ్యాపిస్తుండటంతో అప్రమత్తమైన డ్రైవర్లు.. కార్లను అక్కడి నుండి పక్కకు తీసి ప్రమాద తీవ్రతను తగ్గించారు. మంటలకు కారు పూర్తిగా దగ్ధమైంది. మరో కారు పాక్షికంగా డ్యామేజ్ అయ్యింది.

# స్వామియే శరణం అయ్యప్ప.. తెరుచుకున్న శబరిమల ఆలయం.. ఇవి తెలుసుకోండి..



**హైదరాబాద్ పెన్ పవర్:** కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమల ఆలయం ఆదివారం సాయంత్రం 5 గంటలకు తెరుచుకుంది. మకర విళక్కు సీజన్?లో మండల పూజ కోసం నవంబర్ 16న సాయంత్రం 5 గంటలకు ఆలయం తెరుచుకోగా.. లక్షలాది భక్తులు స్వామిని దర్శనం కోసం తరలి వస్తున్నారు. కేరళలోని శబరి కొండ స్వామియే శరణం అయ్యప్ప నామంతో మారు మ్రోగుతుంది. నవంబర్ 16న ప్రారంభమైన మండల పూజ సీజన్, డిసెంబర్ 26న సన్నిధా నంలో జరిగే ప్రత్యేక పూజతో ముగియనుంది.ఈ ఏడాది భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు, ఆరోగ్య, రవాణా శాఖలతో పాటు స్థానిక అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. పథనంతిట్ట జనరల్ హాస్పిటల్‌లో 24 గంటలూ శబరిమల వార్డు అందుబాటులో ఉంటుందని, దీంతో పాటు అన్ని సౌకర్యాలతో బెడ్లను ఏర్పాటు చేశామని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇక్కడ అన్ని మందులు, టెస్టులు ఫ్రీగా చేస్తామని వెల్లడించింది.చెస్ట్ పెయిన్, గుండె పోటు వచ్చిన భక్తులకు 5 నిమిషాల్లో హెల్త్ వర్కర్లు ట్రీట్‌మెంట్ చేసి, హాస్పిటల్‌కు తరలిస్తారని పేర్కొంది. వయసు పైబడిన భక్తులకు కొండపైకి ఎక్కడానికి సాయం చేసేందుకు హెల్త్ వర్కర్లు అందుబాటులో ఉంటారని చెప్పింది. యాత్రా మార్గంలో రోడ్డు ప్రమాదాలను నివారణ, అత్యవసర పరిస్థితుల్లో సాయానికి "సేఫ్ జోన్" ప్రాజెక్ట్‌తో మోటార్ వెహికల్స్ డిపార్ట్ మెంట్ ప్రత్యేక చర్యలు తీసుకుంది.

## ప్రేమించుకుని పెద్దలను ఒప్పించారు.. కాసేపట్లో పెళ్లి అనగా..
# ఇంటికెళ్లి కాబోయే భార్యను చంపేశాడు !





**హైదరాబాద్ పెన్ పవర్:** పెళ్లంటే మూడు ముళ్లు, ఏడడుగులు, ఏడు జన్మల బంధం అంటూ చెప్తుంటారు పెద్దలు. ఇటీవలి కాలంలో చాలా పెళ్లిల్లు కొద్దిరోజులకే పెటాకులవుతున్నాయి. కానీ ఇక్కడ పెళ్లి కాకముందే.. మరికాసేపట్లో తాళి కట్టాల్సిన పెళ్లికొడుకు అత్యంత కర్కషంగా, రాక్షసంగా పెళ్లి కూతురును చంపేశాడు. తమ కూతురు పెళ్లి వైభంగా జరిపి పంపాలనుకున్న తల్లిందడ్రుల కలలు కల్లలుగా మిగిలిపోయాయి. మరోవైపు వధూవరులను ఆశీర్వదించాలని వచ్చిన బంధువుల చేతికి అందాల్సిన అక్షింతలు అలాగే మిగిలిపోయాయి. పెళ్లి జరగాల్సిన ఇంట్లో చావు కల్లజూడటంతో ఆ కుటుంబం తీవ్ర దుఖసంద్రంలో మునిగిపోయింది. ఈ హృదయ విదారక ఘటన గుజరాత్ లో కలకలం రేపింది.

వివారల్లోకి వెళ్తే.. గుజరాత్ లోని భావ్ నగర్ లో 24 ఏళ్ల యువతిని దారుణంగా చంపేశాడు ఆమెకు కాబోయే భర్త. 2025 నవంబర్ 15న మధ్యాహ్నం పెళ్లి కావాల్సి ఉండగా.. ఉదయం ఆమె ఇంటికెళ్లి చంపేసి పారిపోయాడు. చీర గురించి వచ్చిన వివాదంతో ఏకంగా నూరేళ్లు కలిసి నడవాల్సిన కాబోయే భార్యను పొట్టన పెట్టుకున్నాడు దుర్మాడు.

నిందితుడిని సజన్ బరైయా గా గుర్తించారు పోలీసులు. దుర్మార్గుడి కోసం సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. చనిపోయిన బాధితురాలు సోనీ రాథోడ్ కు, సజన్ కు నవంబర్ 15 న పెళ్లి కావాల్సి ఉంది. అదే రోజు ఉదయం సోనీ ఇంటికెళ్లాడు సజన్. చీర ఖర్చు, మిగతా డబ్బుల విషయంలో ఇద్దరి మధ్యలో తీవ్ర వాగ్వాదం జరిగినట్లు చెబుతున్నారు పోలీసులు. చీర ఖర్చు ఎక్కువైందని.. తమతో పెళ్లికి డబ్బులు ఎక్కువ ఖర్చు పెట్టిస్తున్నారని సోనీతో గొడవకు దిగినట్లు తెలుస్తోంది. ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంలో ఐరన్ పైపుతో సోనీ తలపై కొట్టాడు సజన్. అంతే కాకుండా కోపంతో ఊగుతూ ఆమె తలను గోడకేసి బాదాడు. ఆమె రక్తపు మడుగులో పడి ఉండగా పరిపోయాడు దుర్మార్గుడు. ఆ తర్వాత కాసేపటికే చనిపోయినట్లు చెప్పారు పోలీసులు.

**పెళ్లికి ముందే ప్రేమ:**

ఈ మర్డర్ గంగా జలియా పోలీస్ స్టేషన్ ఏరియాలో జరిగింది. ఇద్దరూ పెళ్లికి ముందే ప్రేమించుకున్నట్లు.. మ్యారేజ్ ఫిక్స్ కాకముందు నుంచే కలిసి ఉంటున్నట్లు డీసీపీ ఆర్ఆర్ సింధాల్ చెప్పారు. పెళ్లి రోజు మార్ణింగ్ ఇద్దరి మధ్య జరిగిన గొడవలో సహనం కోల్పోయి పెళ్లి కూతురును చంపేశాడని తెలిపారు.

ఈ ఘటన జరగక ముందు రోజు కూడా సజన్ ఇతరులతో గొడవకు దిగినట్లు పోలీసులు చెప్పారు. ఆ గొడవపై %ఖీ×=% కూడా నమోదైనట్లు తెలిపారు. 24 గంటలు గడవక ముందే మరో కాబోయే భార్యతో గొడవ పడి చంపేశాడు.

# వేరే ప్రాంతాల వాళ్లను ఇంట్లో పనికి పెట్టుకుంటున్నారా..
# ఈ నేపాలి గ్యాంగ్ చేసింది చూస్తే జన్మలో ఎవరినీ నమ్మరు

**హైదరాబాద్ పెన్ పవర్:**పొరుగు రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చిన వారినైనా చేరదీసే హైదరాబాద్ సిటీలో.. మంచితనాన్ని బలహీనతగా భావించి చోరీలకు, నేరాలకు పాల్పడుతున్నారు దొంగలు. పనిమనుషులుగా చేరి మంచి వారిగా నటించి.. సమయం చూసి దోపిడీచేసి పారిపోతున్నారు. 2025 నవంబర్ 15 వ తేదీన సిటీలోని కారా?నాలో ఓనర్ ను కట్టేసి 50 లక్షల విలువైన బంగారు నగలు దోచుకెళ్లారు ఆ ఇంటి పనిమనుషులు. కారా?నా పోలీస్ స్టేషన్ పరిధిలో నేపాలి గ్యాంగ్ దొంగతనం కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. రిటైర్డ్ కల్నల్ గిరి ఇంట్లో పనిలో చేరిన నేపాలి దంపతులు.. తిన్నింటి వాసాలు లెక్కపెట్టినట్లు.. ఆసరా కల్పించిన ఓనర్ పైనే దాడి చేసి దోపిడీకి పాల్పడ్డారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. రాజ్, పూజ అనే నేపాలి దంపతులు రిటైర్డ్ కల్నల్ గిరి ఇంట్లో 25 రోజుల క్రితం పనిలో చేరారు. నవంబర్ 15వ తేదీన ఓనర్ గిరి.. వాళ్ళ బంధువు మరణించడంతో భార్యతో కలిసివెళ్లారు. భార్యను అక్కడే ఉంచి రాత్రికి ఇంటికి తిరిగి వచ్చాడు.





ఇంటికి వచ్చిన గిరికి, అతని కుటుంబ సభ్యులకు మత్తు పదార్థం కలిపిన డ్రింక్ ఇచ్చే ప్రయత్నం చేశారు నేపాలి పనిమనుషులు. మూర్ఛ పోయారని నిర్ధారించుకున్నాక.. మరో నలుగురితో కలిసి దొంగతనానికి స్కెచ్ వేశారు. ఓనర్ గిరి ప్రతిఘటించడంతో తాళ్లతో కట్టేసి కర్రతో దాడి చేశారు. ఇంట్లో ఉన్న18తులాల బంగారంతో పాటు 95,000 రూపాయల నగదుతో కారులో వెళ్లిపోయారు. ఓనర్ గిర ఫిర్యాదు మేరకు ఘటనాస్థలాన్ని పరిశీలించిన పోలీసులు..

నేపాలి దంపతులు, మరో నలుగురు ఈ అఫెన్స్ లో పాల్గొనట్లు గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించారు. వారిని పట్టుకునేందుకు ఆరు టీం లను రంగంలోకి దింపారు. నేపాల్ బార్డర్ దగ్గర కూడా అధికారులను అప్రమత్తం చేశారు పోలీసులు.

# తెలుగు రాష్ట్రాల సీఎంల సరదా ముచ్చట్లు..
# ముసిముసి నవ్వులు.. ఎక్కడ కలిశారంటే..

- **ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు జయంతి**
- **హైదరాబాద్‌లో రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం**
- **ఏడు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి పురస్కారాలు**
- **హాజరైన ఉపరాష్ట్రపతి, కేంద్రమంత్రులు, తెలుగు రాష్ట్రాల సీఎంలు**



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకే వేదికపై పక్కపక్కనే కూర్చుని ముచ్చటించుకున్నారు. సీరియస్ పాలిటిక్స్?ను కాసేపు పక్కన పెట్టి సరదాగా నవ్వుకుంటూ కనిపించారు. రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమం ఈ అరుదైన దృశ్యానికి సాక్ష్యంగా నిలిచింది. ఒకరితో ఒకరు కబుర్లు చెప్పుకుంటూ ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల స్నేహపూర్వక సంబంధాలు ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్?లో ఉన్న సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని ఈ వీడియో చూసిన కొందరు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. అధికారిక కార్యక్రమాల్లో తెలుగు భాషకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. జీవోలు కూడా తెలుగులో ఇచ్చేలా దశల వారీగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇక.. ఏపీ, తెలంగాణ మధ్య బనకచర్ల వివాదం నడుస్తున్న విషయం విదితమే. ఏపీ చేపడుతున్న పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు విభజన చట్టంలోని నిబంధనలకు

విరుద్ధమని తెలంగాణ తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. బనకచర్ల లింక్ ?ప్రాజెక్టుకు సోర్స్?పోలవరమే. దీంతో ఆ ప్రాజెక్టు స్కోప్? మారిపోయింది. ఏపీ కట్టినట్టే ఎగువ రాష్ట్రాలూ ఇలాగే ప్రాజెక్టులను కట్టుకుంటూ పోతే దిగువ రాష్ట్రాలకు చుక్క నీరు కూడా రాదని తెలంగాణ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం యూ టి ఎఫ్ భవన్ లో జరిగిన కుసుమంచి మండల 12వ మహాసభ మండల అధ్యక్షులు చిలకల శ్రీనివాసరావు గారి అధ్యక్షతన సమావేశం జరిగినది, ఈ సమావేశంలో టి యస్ యూ టి ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ గారు మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన డి ఏ లను మరియు బకాయిలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, అదేవిధంగా ఉపాధ్యాయులకు టెట్ నుండి మినాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, మరియు గత సంవత్సరం కులగనన చేసిన సర్వే రెమ్యూనరేషన్ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంవత్సరం కాలం దాటిన ఇంకా ఇవ్వలేదు రెమ్యూనరేషన్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా చిలకల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా మండవ. నర్సయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరాజు నాగలక్ష్మి కోశాధికారిగా బాబురావు ఆడిటర్గా శ్రీనివాసరావు కార్యదర్శులుగా నరసింహారావు వీరబాబు జమీల్ పాషా పంతు ఉపేంద్ర జుబేదా బేగం మొదలగు వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఎన్నిక



**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్తగూడెం జిల్లా కేంద్రం లో సిఈఆర్ క్లబ్ లో జరిగిన లంబాడి గిరిజన సంఘాల జేఏసీ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను లంబాడి సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అనంతరం జాక్ చైర్మన్ మాట్లాడుతూ జీఓ .3 స్థానంలో కొత్త జిఓ సాధన కోసం,విద్యా ఉద్యోగ రాజకీయ జిల్లా గిరిజన జనాభా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని ,గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలనీ,జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం,సేవాలాల్ మందిర నిర్మాణానికి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని,గిరిజన చట్టాలైన పెసా,1/70,2006 అటవీ హక్కు చట్టం పగడ్బందీగా అమలుచేయాలని,భద్రాచలం ఆలయ కమిటీ చైర్మన్, గిరిజనులకు కేటాయించాలని ,పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయం చైర్మన్ స్థానిక గిరిజనులకు కేటాయించాలనీ జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాల్లో జడ్ పి టి సి జడ్పీ చైర్మన్ గిరిజన అభ్యర్థితో భర్తీ చేయాలనే ఉద్దేశంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ పని చేస్తుందని పిలుపునిచ్చారు. జేఏసీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు గిరిజన సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## పాటూర్ ప్రవేట్ పరిశ్రమ, రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో నకిలీ విత్తనాలతో పంట నష్టపోయిన రైతుల పంట పొలాలను మానవ హక్కుల వేదిక నేతలు షేక్ అహ్మద్, దిలీప్ రోహిత్,సిరిల బృందం పంట పొలాలను పరిశీలించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న కంపెనీల పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి షేక్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షేక్ అహ్మద్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో విత్తన కంపెనీలు ఒక మాఫియాగా మారి రైతులను బాహాటంగా మోసం చేస్తున్న ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మేల్, ఫీమేల్ వరి విత్తనాలు ఉచితంగా సరఫరా చేసి రైతులను కొన్ని కంపెనీలు మోసం చేస్తున్నాయన్నారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న కంపెనీలపై ఇప్పటికైనా కేసులు నమోదు చేసి పంట నష్టపోయినరైతులకు ఎకరాకు రూ. 80 వేల నష్టపరిహారం చెల్లించాలనిలడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ మేకల పరమేష్, పంట నష్టపోయిన రైతులు శ్రీనివాస్, మోహన్ లక్ష్మి, శివయ్య, తదితరులు పాల్గొన్నారు,

## ఎస్ కె టీ గ్రూప్స్ వారి కార్తీక మాస వన సమారాధన



**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భద్రాచలం మణుగూరు లలో జరుగుతున్న కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం లో భాగంగా ఎస్ కె టీ గ్రూప్స్ వారి ఎస్ కె టీ కనస్ట్రక్షన్స్ , ఎస్ కె టీ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కి హాజరైన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీ డ్రా లో విజేతలైన మహిళలకు మొదటి బహుమతిగా 30 గ్రాముల వెండి, రెండవ బహుమతిగా 20 గ్రాముల వెండి, మూడోవ బహుమతిగా 10 గ్రాముల వెండి బహుకరించారు. ఈ కార్యక్రమం లో హాజరైన మహిళలందరికీ బ్యాగులు అందజేశారు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం లో జరుగుతున్న ఆర్య వైశ్య, కమ్మ, మున్నూరుకాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాల్లో ఎస్ కె టి గ్రూప్స్ వారు ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలందిరిని ఉతేజపరిచారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు విచ్చేసి లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు ఎస్ కె టీ గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వర రావు, దోసపాటి రాము, దోసపాటి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారం పూర్తి చేయాలి... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**లితిరస్కరించే ప్రతి దరఖాస్తుకు కారణాలతో రిపోర్ట్ ఉండాలి**

**కామేపల్లి, సింగరేణి మండల తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**హైదరాబాద్ పెన్ పవర్:**నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కామేపల్లి, సింగరేణి మండలాల తహసిల్దార్ కార్యాలయాలను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు, దానికి గల కారణాలను తెలియజేస్తూ నివేదిక అందించాలని తహసిల్దార్ లను ఆదేశించారు. ర్యాండెంగా తిరస్కరించిన దరఖాస్తులను క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని, అనవసరంగా రెవెన్యూ సదస్సు దరఖాస్తులు తిరస్కరించినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంతో పాటు ఆమోదించిన దరఖాస్తుల వివరాలను పూర్తిస్థాయిలో భూ భారతి పోర్టల్ లో 100 శాతం అప్ డేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులలో ఏదైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహశీల్దార్లు సుధాకర్, రమేష్, నాయబ్ తహసీల్దార్ షఫీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మూడు ముక్కలాట పాలన నడుస్తోంది



**హైదరాబాద్ పెన్ పవర్:**బీసీ రిజర్వేషన్ బిల్లులో మూడు పార్టీలు మూడు ముక్కల ఆట ఆడుతున్నారని ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లు ధ్వజమెత్తారు. నేడు ఖమ్మం జిల్లా తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు... రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం పాలన నడుస్తోందని వారు విమర్శించారు. పది సంవత్సరాల పాలనలో పక్క రాష్ట్రం ప్రజలు తెలంగాణాలో ఉంటే బాగుండేది అని అనుకునే వారిని, ఇప్పుడు అ పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ హయాంలో ప్రజలకు అని సంక్షేమ పథకాలు అందాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని వారున్నారు. జీవో జారీ చేయడం కోర్టు వేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లించిందన్నారు. బై ఎలక్షన్ లో అధికార పార్టీకే గెలుపు ఉంటుందని, దాని దృష్టిలో పెట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే మాత్రం కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయమన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని ఢిల్లీలో ధర్నా చేస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. ఏ రోజైనా కాంగ్రెస్ ఎంపీలు బీసీ రిజర్వేషన్ బిల్లు గురించి చర్చ పెట్టరా అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి బీసిలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. బడుగు వర్గాల కోసం నందమూరి తారక రామారావు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు.

రాష్ట్రంలో కచ్చితంగా జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్ ఉండాలని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో బిల్ ఆమోదించి రాష్ట్రపతి దగ్గరికి పంపించడం జరుగుతుందన్నారు. బీసీలకు న్యాయం చేస్తామంటూ మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి బీసీ బిల్లుపై కాలయాపన చేస్తుందన్నారు. కేంద్రంలో బీసీ బిల్లు రిజర్వేషన్ ఆమోదించకుండా కేంద్రమంత్రి బండి సంజయ్ రేవంత్ రెడ్డిని కాపాడే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ఎంఐఎం, బిజెపి కలిసికట్టుగా పని చేసిందన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ రాని మెజార్టీ ఈరోజు వచ్చిందని దానికి నిదర్శనం మూడు పార్టీలు జతకట్టి ప్రజలను మోసం చేసిందన్నారు. పార్లమెంట్లో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బీసీ బిల్లు రిజర్వేషన్ కోసం ఏ రోజైనా మాట్లాడిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మాత్రం హిందూ.. ముస్లిం.. అంటూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ తీసుకొచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, మీ పక్షంలో ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప్పల వెంకటరమణ, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బిచ్చల తిరుమలరావు, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, మహమ్మద్ రఫీ, వీరభద్రం, షకీన తదితరులు పాల్గొన్నారు.

# కాఫీ ఉత్సాహం ఇస్తుంది.. మరి దాని చరిత్ర తెలుసా..

**రోజూ పొద్దున్నే లేవగానే ఓ కప్పు కాఫీ పడితేనే రోజంతా సరిపడే ఉత్సాహాన్నిస్తుంది. మధ్యాహ్నం కాస్త అలసినట్లనిపిస్తే ఇంకో కప్పు కాఫీ ఉత్తేజాన్నిస్తుంది. సాయంత్రం మరో కప్పు కాఫీ రోజంతా ఉన్న ఒత్తిడిని దూరం చేస్తుంది. సరదాగా ఉన్నప్పుడు కూడా కావాల్సిన వారితో కూర్చుని కబుర్లు చెప్పుకొంటూ ఓ కాఫీ తాగితే ఆ హ్యాపీనెస్ డబుల్ అవుతుంది. మూడ్ ఏదైనా కాఫీ కామన్. ఎప్పుడూ కాఫీ తాగుతూ దాని రుచిని ఆస్వాదిస్తాం కదా! ఈ సారి దాని గురించి కాస్తంత తెలుసుకుందాం..?**



**హైదరాబాద్ పెన్ పవర్:**కాఫీఇది కేవలం డ్రింకు కాదు. చాలామంది ఇళ్లల్లో కాఫీ ప్రతి రోజూ తప్పనిసరిగా ఉండాల్సిందే. అందుకే ఐదో కల్చర్ .. ఇంటికొచ్చిన అతిథికి మంచి కాఫీ అందించడం ఓ స్టేటస్. కాఫీ తాగుతూ కబుర్లు చెప్పుకోవడం ఓ ఆర్ట్ ఇది ఎనర్జీనిస్తుంది. అందుకే సైన్స్ కూడా ప్రియుడు లేదా ప్రియురాలిని కాఫీ షాప్?కు తీసుకెళ్లి టేస్ట్ కాఫీ తాగడం ఓ రొమాన్స్ ఇన్ని ఎమోషన్స్ పలికించే కాఫీకి ప్రపంచం ఫిదా అవ్వకపోతే ఏమవుతుంది. అందుకే ఇది ప్రపంచవ్యాప్తంగా ఎందరికో ఇష్ట మైన డ్రింకుగా మారింది

కాఫీ ఎప్పుడు వాడుకలోకి వచ్చిందనే విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. అయితే ఎక్కువ మంది సమ్మకం ప్రకారం క్రీ. శ. 850 నుంచి. –దీన్ని డ్రింకుగా తీసుకుంటున్నారు. అప్పట్లో ఇది యోపియాకు చెందిన ఖలీద్ అనే ఓ సూఫీ దీన్ని తయారు చేశాడని నమ్ముతారు. ఓ రోజు గొర్రెలు కాఫీ గింజలు తిని ఉత్సాహంగా ఉండడాన్ని ఖలీద్ గమనించాడు. కాఫీ గింజల్లో ఏదో శక్తి ఉందని గ్రహించిన ఆయన ద్వారా ప్రపంచంలో మొదటి కాఫీ తయారైంది. కాఫీ గింజల్ని వేడి నీటిలో కరిగించి తాగేవారు. క్రమంగా దీని రుచి గురించి ఇతర దేశాలకూ వ్యాపించింది. మనదేశంలోనూ కాఫీ తోటల్ని పెంచుతున్నారు. కేరళ, కర్ణాటక.. తమిళనాడుసహా అనేక రాష్ట్రాలో కాఫీ తోటలు అధికంగా ఉన్నాయి.

ఇప్పుడంటే కాపీని కేవలం డ్రింకుగానే తీసుకుంటున్నాం కానీ ఒకప్పుడు దీన్ని ఆహార పదార్థంగా కూడా తీసుకునేవారు. చెర్రి పండ్లలా ఉండే వీటిని జంతువుల కొవ్వుతో కలిపి స్నాక్స్?గా తీసుకునేవారు. 13 వ శతాబ్దం నుంచి కాఫీ గింజలను వేయించి డ్రింకుగా తీసుకోవడం ఎక్కువైంది. అప్పటినుంచే ఇది మరింత మందికి చేరువైంది. కాఫీని 15వ శతాబ్దంలో ఎక్కువగా అరబ్బులు పండించేవారు. ఆ తర్వాత 16వ శతాబ్దానికి ఈజిప్టు, టర్కీలకు వ్యాపించింది. ఆ తర్వాత ఇతర దేశాలకూ విస్తరించింది. ఇళ్లల్లో తయారు చేసుకోవడమే కాకుండా, బయట కూడా కాఫీని అమ్మేవారు అలా ఇది సోషల్ డ్రింకుగా మారింది. మెల్లిగా కాఫీకి ఆదరణ పెరగడంతో .. ఇది 17వ శతాబ్దం నుంచి పూర్తి వ్యాపారమయమైంది. కాఫీని వాణిజ్యవరం గా ఉత్పత్తి చేయడం మొదలైంది.

**ఉత్పత్తి**

ప్రస్తుతం దాదాపు 70కి పైగా దేశాల్లో కాఫీ గింజల్ని పండిస్తున్నారు కాఫీలో ప్రధానంగా రెండు రకాలున్నాయి. ఒకటి అరబికా రెండోది రోబస్టా. అరబికా రకం కాఫీ తోటలు సముద్ర మట్టానికి ఎనిమిది నుంచి రెండు వేల ఎత్తైన ప్రదేశాల్లో పెరిగితే, రోబస్టా రకం సముద్ర మట్టానికి దిగువున ఉండే ప్రదేశాల్లో పెరుగు తాయి: ఈ మొక్కలు చాలా చిన్నవిగా పొదల రూపంలో ఉంటాయి. వీటి నుంచి లభించే చిన్న పండ్లు చెర్రీల్లా ఉంటాయి. వాటిని ఎండబెట్టి, పైనున్న తొక్కతీసి గింజలను సేకరిస్తారు. ఈ గింజల నుంచే కాఫీ తయారవుతుంది. సేకరించిన గింజలను ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. ఈ మొత్తం ప్రక్రియ వ్యయప్రయాసలతో కూడు కున్నది.

**మంచిదా..? కాదా..?**

కాఫీ తాగడం వల్ల ఎన్ని లాభాలున్నాయో. అన్ని నష్టాలున్నాయన్నది ఆరోగ్య నిపుణులు చెప్పే మాట ముందుగా కాఫీ తాగడం వల్ల కలిగే లాభాలేంటో చూద్దాం. పలు అధ్యయనాల్లో తేలిన విషయాలివి.

కాఫీ ఎక్కువగా తాగేవారికి టైప్ 2 డయబెటిస్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి.

పార్కిన్సన్? వచ్చే ముప్పు తగ్గుతుంది. లివర్ క్యాన్సర్, ఇతర కాలేయ సంబంధిత వ్యాధులు రాకుండా నియంత్రిస్తుంది.

హార్ట్ ఫెయిల్యూర్ కాకుండా కాపాడుతుంది. కొలొరెక్టల్ క్యాన్సర్ రాకుండా చూస్తుంది.

**దుష్ప్రభావాలు**

ఎక్కువగా కాఫీ తాగితే నిద్రలేమి సమస్యలు వస్తాయి బయాలాజికల్ క్లాక్ దెబ్బతింటుంది. హైట్ రేటెన్షన్ కు దారితీయొచ్చు..

ఒంట్లోని కొవ్వు శాతం పెరిగేలా చేస్తుంది. లావుగా ఉన్నవారు కూడా కాఫీకి దూరంగా ఉండాలి.

రోజు ఐదు కప్పులకంటే ఎక్కువ కాఫీ తాగి కూడదని నిపుణుల సూచన. గర్భిణులు ఒక కప్పుకంటే ఎక్కువ కాఫీ తాగకూడదు

# హెల్త్ ఇన్సూరెన్స్ కొంటున్నారా..? ఏఏ విషయాలు తెలుసుకోవాలంటే..




**హైదరాబాద్ పెన్ పవర్:** కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచ వ్యాప్తంగా చాలా మందిలో హెల్త్ ఇన్సూరెన్స్ అవసరం, ప్రాముఖ్యపై అవగాహన పెరిగింది. అనుకోని అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు జీవితకాల సేవింగ్స్ రోజుల్లో కరిగిపోతున్న నేటి రోజుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా మారింది. పైగా రోజురోజుకూ పెరుగుతున్న వైద్య ఖర్చులు ప్రజలను ఇన్సూరెన్స్ కొనుగోలు చేసేలా చేస్తున్నాయి. అయితే ఒక ఇన్సూరెన్స్ పాలసీని కొనేటప్పుడు ఏఏ అంశాలను పరిశీలించాలి అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందా..

**పాలసీ కవరేజ్ అండ్ బెనిఫిట్స్..**

పాలసీ కింద ఏవి కవర్ కావు. గది అద్దె వంటి ఖర్చులపై ఏవైనా పరిమితులు ఉన్నాయో లేదో తెలుసుకోండి.

ముందుగా ఉన్న అనారోగ్యాలతో పాటు ఎలాంటి రోగాలకు వెయిటింగ్ పిరియడ్ అంత కాలం ఉందనే విషయాలు గమనించాలి

హాస్పిటల్ లో చేరే ముందు.. డిశ్చార్జ్ అయిన తర్వాత ఖర్చులను పాలసీ కవర్ చేస్తుందో లేదో తెలుసుకోండి.

క్రిటికల్ ఇల్నెస్ కవరేజ్ గురించి తనిఖీ చేయండి

హాస్పిటల్ లో ఉండాల్సిన అవసరం లేకుండా ఇంట్లో వైద్యం పొందే డేకేర్ వంటి చికిత్సలకు కవరేజ్ గురించి కనుక్కోండి

మహిళలు మెటర్నిటీ బెనిఫిట్స్, వెల్నెస్ ప్రోగ్రామ్స్ ఉన్నాయో లేదో పాలసీ కొనుగోలుకు ముందు గమనించాలి. దీనికి తోడు పాలసీ కింద అందే కవరేజ్, ప్రీమియం, కో పేమెంట్స్, కవరేజ్, నో క్లెయిమ్ బోనస్ వంటి ఇతర ఆర్థిక పరమైన అంశాలను ఖచ్చితంగా ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి. ఇక పాలసీ కొనుగోలు కోసం ఏ సంస్థను ఎంచుకోవాలి అనే నిర్ణయం తీసుకోవటానికి ముందుగా కంపెనీ క్లెయిమ్ సెటిల్మెంట్ రేషియో, నెట్వర్క్ హాస్పిటల్స్ లిస్ట్, కస్టమర్ సర్వీస్, లైఫ్ టైమ్ రెన్యూవబిలిటీ, తక్కువ కంప్లెయింట్స్ ఉన్న సంస్థను చూసి ఎంచుకోండి.